REGD No. H 18

విడిప్రతి 0-25 పై.

3-2-67 శుక్రవారం

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 5

ఎలెక్షన్ ప్రచారానికి
జండాలు — బాడ్జీలు
బేనర్లు — ఓటుగుర్తులు
అన్ని చిహ్నములతో
గుడ్డతోను — పేపరుతోను
అమ్మబడును.
మాడరన్‌స్టోర్సు
ట్రంకురోడ్డు (ఫోన్ : 421) నెల్లూరు

మీరు
నెల్లూరులో దిగితే
శ్రీ రంగనాథ
స్వామివారిని
దర్శించుకోండి.

జిల్లాలలో ఎలక్షన్ పరిస్థితులు

## ఓటరులను తికమక పెడు తున్న కాంగ్రెస్‌వాదుల వైఖరి

### కాంగ్రెస్‌కు అనుకున్నంత వ్యతిరేకతలేదు

**మా హైదరాబాదు విలేఖరి**

రాష్ట్రం వివిధ భాగాలనుంచి అందు తున్న సమాచారాన్నిబట్టిచూస్తే, వోటర్లు అయోమయంలో పడిపోయారనీ, ఇందుకు ప్రధాన రాజకీయపక్షమైన కాంగ్రెస్‌దే ప్రధాన బాధ్యతని భావించవలసి ఉంటుంది.

క్రితం ఎన్నికలలో, అంతకు పూర్వం స్వతంత్రంగాపోటీచేస్తున్న మొత్తం 404 మంది అభ్యర్థుల్లో నూటఏభైదాక, కాంగ్రెస్ ఇతర పార్టీ గుర్తులతోనో పోటీచేస్తున్న వారి సంఖ్య కూడా 70 లేక 80 దాకా ఉంటుంది. వీరిలో దాదాపు 50 మందిని ఆరు సంవత్సరాలదాకా కాంగ్రెస్ సంస్థనుండి బహిష్కరిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రకటన చేశారు. అలా తొలగించబడవలసినవారు మరి



"లెఫ్టలకువేస్తున్నానని, రైట్ లకువేస్తున్నానని, జనసంఘానికివేస్తున్నానని ట్రంకురోడ్లో అనడం అప్పుడే ప్రారంభించారు. ఇదంతా ప్రాపగాండా.... నమ్మవద్దు"—గత 23 తేది నెల్లూరు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య ఏర్పాటుచేసిన కాంగ్రెస్ సేవకుల సమావేశంలో శ్రీ వి.సి. పై విధంగా అన్నారు. ఆ సభ సందర్భంలో శ్రీ రాఘవయ్య (ఎడమ), పార్లమెంటు అభ్యర్థి శ్రీ అంజనప్ప (కుడి) మధ్య శ్రీ వి. సి.

## గెలిచేవారిలో అధికసంఖ్యాకులు బ్రహ్మానందరెడ్డివర్గంవారే కావచ్చు

కూడా కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వాదులే స్వతంత్రులుగా పోటీ చేయడమో లేక కొన్ని సందర్భాలలో ఏ స్వతంత్ర అభ్యర్థినో, కులం ముఠా మొదలైన కారణములపై బలపరచడమో జరిగింది. కాని ఈసారి ఈ ధోరణి మరీ విస్తృతంగాను, విచ్చలవిగాను కన్పిస్తున్నది.

అభ్యర్థుల జాబితా ప్రకటింపబడే నాటి వరకు కాంగ్రెస్ సభ్యులుగా చలామణి అయినవారు ఉన్నారు. ఇలాంటివారు కనీసం 31 స్థానాల్లో కాంగ్రెస్ అధికార అభ్యర్థులకు వ్యతిరేకంగా ముఖాముఖి పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ టికెట్టుకోసం దరఖాస్తు పెట్టుకొని లభ్యంకానందున సంస్థపై తిరుగుబాటుచేసి స్వతంత్రంగానో, కొంతమంది కూడా లేక పోలేదు.

కాని యీ సంస్థపై తిరుగుబాటుచేసి కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీ చేస్తున్న వారు పలువురు తమకు ముఖ్యమంత్రి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు; లేక పి. సి. సుబ్బారెడ్డి, నూకల రామచంద్రారెడ్డి ప్రభృతుల సహాయం, ప్రోత్సాహం ఉన్నాయనీ; ఎన్నికల్లో గెలిచిన అనంతరం తాము కాంగ్రెస్‌లో చేరిపోవడం ఖాయమనీ; మరికొందరైతే తాము మంత్రి కూడా కావడం తథ్యమనీ చెప్పుకుంటు న్నారు. వీరిమాటల్లో నిజంలేదని ఖచ్చితంగా చెప్పిన ప్రధాన కాంగ్రెస్ నాయకుడు ఎవరూలేరు. నీలం సంజీవరెడ్డి మాత్రం తమ పేరును ఎవరో దుర్వినియోగం చేస్తున్నారు, కాంగ్రెస్ అభ్యర్థులెవరైనాసరే వారినే బలపరచమని వోటర్లకు విజ్ఞప్తిచేస్తున్నాను అనిమాత్రం క్రితంవారు హైదరాబాదులో విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

సంజీవరెడ్డిగారిలా ప్రకటించినప్పటికీ, మరెవరూ ప్రకటనలు యిలాంటివి చేయ నప్పటికీ, కలిగే ఫలితం, కాంగ్రెస్‌వాదుల పైపడే ప్రభావం తూన్యమే. పైకి పత్రికా ముఖంగాను వేదికలనుండిన్ని నాయకులు ప్రకటనలు ఎలాచేసినప్పటికీ స్థానికంగా కార్యకర్తలకు లభించవలసిన తాఖీదులు సలహాలు లభ్యమయాయి. తదనుగుణంగా వారు పనులు చేసుకుంటున్నారు.

ఇది కాంగ్రెస్ నాయకులకు సంతృప్తికరంగా వున్నదేమోకాని, ప్రజలకుమాత్రం

—తరువ 7 వ పేజీలో

**వీరిద్దరికంటే మంచివారు దొరకరు**

31 తేద ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కావలిసభలో ఇలా అన్నారు:

"శాసనసభ అభ్యర్థి శ్రీ జి. సి. కొండయ్య తెలివిగలవాడు; మంచి వక్త; శక్తిసామర్థ్యాలు గలవాడు

"పార్లమెంటు అభ్యర్థి శ్రీ బెజవాడ(?) దశరధరామరెడ్డి విద్యాధికుడు, సౌమ్యుడు, యోగ్యుడు.

"మీకు వీరిద్దరికంటే మంచి వాడు దొరకడం కష్టం"

ఇది సర్టిఫికేట్ కాదు; అక్షర సత్యం.

అల్లూరు నియోజకవర్గ ఓటర్లకు

**బెజవాడ పాపిరెడ్డి విజ్ఞప్తి**



మహాశయులారా !

అల్లూరు నియోజకవర్గంలో

స్వతంత్ర అభ్యర్థిగా

నేను పోటీచేయుచున్నాను.

తమ పవిత్రమైన

ఓటుముద్రను

**సైకిల్**

గుర్తుపైవేసి



విజయాన్ని చేకూర్చి, నాకు ప్రజాసేవావకాశాన్ని కల్గించ వలసిందిగా ప్రార్థించుచున్నాను.

—బెజవాడ పాపిరెడ్డి.

పోలింగ్ : 21-2-67.

**ఎలక్షన్ స్పెషల్**

★ ★ ★ ★

ఎన్నికలలో పనిజేసేవారి సౌకర్యార్థమై, వారికి మంచి కాఫీ, టీ, బ్రెడ్, కేక్స్, ఇతర ఫలహారములు లభింపచేయుటకు, మీ అభిమాన హోటలు

**పూర్ణ క్యాంటీన్**

**25-1-67 నుండి 25-2-67 తేదివరకు రాత్రింబవళ్ళు తెరచివుంచబడును.**

కావున ప్రజలెల్లరు ఈ సదవకాశమును వినియోగించుకొని ఉత్సాహముతో ఇరవైనాలుగు గంటలు ఎలక్షన్ ప్రచారం గావించి, తమ తమ అభ్యర్థులకు విజయాన్ని చేకూర్చుకోవలసిందిగా కోరుతున్నాము.

పూర్ణా క్యాంటీన్ - ట్రంకురోడ్డు—నెల్లూరు

వనితా వేదిక

# ఎన్నికలు: స్త్రీల మనస్తత్వం

శ్రీమతి రేబాల దమయంతీవిదే

ఎన్నికల్నుగురించితప్ప ఇప్పుడుమాట్లాడుకునే టాపిక్ ఏమున్నది? అట్లాంటిది యీ ఎన్నికల్లో స్త్రీలు నిర్వహించబోయే పాత్ర ఏపాటిదో అనేవిషయంగూర్చి కొన్ని ఆలోచలు వస్తున్నాయి

ఈ ఎన్నికల్లో పాల్గొనబోయే మొత్తం ఓటర్లు 25 కోట్ల పదిలక్షలమందిలో 48% స్త్రీ ఓటర్లు—అంటే దాదావు సగభాగం స్త్రీ ఓటర్లు. ఈ వచ్చే ఎన్నికలమీద స్త్రీ ఓటర్ల ప్రభావం ఏమిటి? నిజానికి యిదొక చిత్రమైన ప్రశ్నే. ఒకవిధంగా మన ప్రజాస్వామ్యం మనుగడ దీనికి మనం యిచ్చుకునే సమాధానంపైనకూడా కొంత ఆధారపడివున్నదంటే ఆశ్చర్యమేమీలేదు.

ఒక్కో సమయంలో ఓట్లు పోల్ చేయించుకోవడం ఎంత ముఖ్యమో ఇంకో సమయంలో వున్నఓట్లు పోల్‌గాలేకపోయే దానిపైకూడా ఎన్నిక ఫలితం నిర్ణయమౌతుంది.

ఇంతపెద్ద దేశంలో మూడుసార్లు ఎన్నికలుజరిగి నాలుగో ఎన్నిక జరుగుతున్న యీ సమయంలోకూడా—అసలు వోటర్లుగా నమోదుచేయించుకొనని స్త్రీలు చాలమంది వుంటవచ్చుననుకుంటే ఆశ్చర్యపడాల్పిందేమీవుండదు ఓటర్లలిస్టులు తయారయ్యే సమయాల్లో తమ భర్తలపేర్లు చెప్పడానికి సిగ్గుపడేస్త్రీలుకాని; చెప్పడానికసలు నిరాకరించేవారుకాని ఎంతోమంది వున్నారు మనలో యింకా. ఇక ముస్లిం మహిళల 'గోషా' పద్ధతికూడా వాకటివుందికదా! ఈ అన్నికారణాలవల్ల ఓటర్లుగాచేరని స్త్రీలుకాని, వున్నఓట్లను వినియోగపర్చుకోని స్త్రీలు కాని యింకా మనలోజాస్తిగానే వున్నారంటే అందులో ఆశ్చర్యపడాల్పిందేమీవుండదు.

రాను రాను చదువు సంఖ్యలు, విద్య, నాగరికతలు ఎక్కువవుతున్నకొద్దీ యీ సంఖ్య కొంచెంతగ్గుముఖం పడ్తున్నా, మన దేశ స్త్రీజనంలో యీ ధోరణి యింకా లేకపోలేదు. ఇతరదేశాలసంగతేమోకాని మన దేశంలో స్త్రీకి యిల్లే పార్లమెంటు. స్పీకరు మాదిరిగా భర్తయిచ్చే రూలింగులకు తలవొగ్గుతుంది తను సామాన్యంగా యెప్పుడూ నోరెత్తి వొకమాటకూడా మాట్లాడని; లేక యెప్పుడూ వాగే ప్రతిపక్షసభ్యురాలుగానో వుండిపోతుంది. తన కుటుంబక్షేమం దేశక్షేమంతో ముడిపడివుంటుంది; తనపిల్లల భవిష్యత్తు దేశభవిష్యత్తుతో ఆధారపడివుం

—కొరప 8 వ పేజీలో

| పొదిలి నియోజకవర్గం

# శ్రీ కాటూరు నారాయణస్వామి విజయం ఖాయమైపోయింది

## జనాకర్షణకు జనసంఘం నాట్యకత్తెలు— కమ్యూనిస్టు కాశిరెడ్డికి చుక్కెదురు— సమితి ప్రెసిడెంటు సంకర రాజకీయం



పొదిలిలో శ్రీ కాటూరి నారాయణస్వామి ఈసారి నక్కతొమ్కు తొక్కినట్లే వున్నాడు. ఎక్కడకు పోయినా అనుకూలత ఏర్పడుతున్నది; ఎవరుబట్టినా అనుకూలంగా మారుతున్నారు. అందుకే నారాయణస్వామి ఒక్కసారి నియోజకవర్గమంతా దిగ్విజయయాత్ర ముగించగలిగాడు.

నారాయణస్వామి నిరాడంబరుడైన వ్యక్తి. నిజాయితీ గలిగినవ్యక్తి. శాసనసభ్యుడుగా అతను నియోజకవర్గానికి ఎంతో సేవచేశాడు. ముఖ్యంగా నీటి వసతులకు సంబంధించి అతనిసేవ నిరుపమానం. నియోజకవర్గంలోని ప్రజలందరికి తలలోని నాల్కగా మెలగగలిగాడు, వారి ఆదరాభిమానాలకు పాత్రుడు కాగలిగాడు. నియోజకవర్గంతో, నియోజకవర్గ ప్రజలతో అంత సన్నిహితంగా మెలిగినవాడు కాబట్టే ఈనాడు అంత సుముఖత ఏర్పడింది. నారాయణస్వామి విజయం నామినేషన్లకు ముందే ధృవపడిపోయింది; ఇక సంశయాలు, సందేహాలు, వూహాగానాలు అవసరంలేదు.

తర్లుబాడు, వానర్ సాహెబుపల్లె తుమ్మల చెరువు, రాయవరం, అన్నవరం, మర్రిపాడు, గొల్లపల్లె, ఈదలపాడు... ఒక్క పేమిటి నియోజకవర్గంలోని ఏ గ్రామానికి పోయినా నారాయణస్వామికి హార్దికమైన స్వాగతం లభించింది. గత ఎన్నికలలో కమ్యూనిస్టులకు అనుకూలంగావున్న గ్రామాలుకూడా ఈసారి నారాయణస్వామికి అనుకూలంగా మారిపోయాయి. గత ఐదేళ్లలో నారాయణస్వామి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలు మరచిపోలేరు. ముఖ్యంగా మెట్ట గ్రామాలకు అతని కృషితో ఎన్నో చెరువులు వచ్చాయి. నారాయణస్వామిని గెల్పించుకోవడం తమకు ప్రయోజనకరమనే గాఢాభిప్రాయం గ్రామప్రజలలో ద్యోతకమవుతుంది. గత పర్యాయం నారాయణస్వామికి వ్యతిరేకంగాచేసిన శ్రీ అలవల నరసింహం ఈనాడు నారాయణస్వామి విజయానికి చిత్తశుద్ధితో గట్టిగా కృషిచేస్తున్నాడు. క్రిష్టియన్ పాలెములు, హరిజనవాడలు నారాయణస్వామికి బలమైన కేంద్రాలుగా తయారైనవి. ఉగలపాడు క్రిస్టియన్ పాలెంలో నారాయణస్వామి విజయాకాంక్షతో ఏసుప్రార్థనలు జరిపారంటే, నారాయణస్వామి పట్ల ఎంతటి ప్రేమానురాగాలు వున్నవో వూహించుకోవచ్చు.

గతపర్యాయం కనిగిరిలోవుండిన పాటివూరు పిర్కా ఈ పర్యాయం పొదిలిలోచేరింది. కనిగిరి శాసనసభ్యుడిగావుండి, ఇప్పుడు తొలుత పొదిలిలో పోటీచేయగలవనుకున్న కమ్యూనిస్టుఅభ్యర్థి శ్రీ కె. గురుస్వామి

—కొరప 8 వ పేజీలో


# మహాత్మా గాంధీ

## కాంగ్రెసు పార్టీని 1934 సంIIలో వదిలిపెట్టేరు మీరు ఎప్పుడు వదులుతున్నారు?

### కాంగ్రెసు పార్టీ నిజంగా ప్రజలయొక్క పార్టీయేనా ?

దీనికి సమాధానము చెప్పేముందు మీరు యీ ప్రశ్నను వేసుకోండి:
నేడు దేశములో ఏమి జరుగుతోంది ?
గత 15 ఏళ్లలో కాంగ్రెసు పార్టీ యొక్క ప్లానింగ్‌లో

- ఆహార కొరతలు మూడింతలు ఎక్కువ అయేయి
- ధరలు నాలుగింతలు హెచ్చు అయేయి
- నిరుద్యోగులు ఒక కోటిమందికి పైగా ఎక్కువ అయేరు

కాంగ్రెసు పార్టీని దేశము యింకా భరించగలదా ? మహాత్మా గాంధీ 1934 సంIIలో జవాబు చెప్పేరు. మీరు ఎప్పుడు చెబుతారు ?

### ఏది నిజంగా ప్రజలకు చెందిన పార్టీ ?

★ వాడుకదారు ప్రాధాన్యత కావాలనే పార్టీ
★ వ్యవసాయదారునకు, పనిచేసేవానికి మరియు ఉత్పత్తిదారునకు సంపూర్ణమైన ఆర్థిక స్వాతంత్రము కావాలనే పార్టీ
★ సామాన్య పౌరుని తిండి, బట్ట, రక్షణల విషయమునకు హెచ్చు ప్రాధాన్యము కావాలనే పార్టీ
★ మన జనాభాలో 70% వరకు ఉన్న పల్లె ప్రజలకు తగు సౌకర్యములు కావాలనే పార్టీ

### అటువంటి పార్టీ స్వతంత్ర పార్టీ

### ఈ ఎన్నికలలో మీరు ఏమి చేస్తున్నారు ?

మీరు ఓటు వేసేముందు జాగ్రత్తగా ఆలోచించండి.
ఈ అవకాశమును జారవిడుచుకోకండి
5 ఏళ్ల తరువాత ఎక్కువ ఆలస్యము అయిపోవచ్చును

# ★ స్వతంత్ర పార్టీకి ఓటు వేయండి

...mp-1 B

కావలిలో ఎవరికి ఎన్ని ఓట్లు వస్తాయి?

# కొండయ్యపై జరుగుతున్న విష విద్వేష ప్రచారానికి కామరాజ్ విజయోత్సవం ఒక చెంపపెట్టుకాదా?



గత వారం పదిరోజులుగా ఒక నిర్ణీతకార్యక్రమంప్రకారం కావలినియోజకవర్గ కాంగ్రెస్‌అభ్యర్థి శ్రీ జి. సి. కొండయ్యగారిపై వివిధరకాలుగా, వివిధ రూపాలుగా విష విద్వేషప్రచారం జోరుగా జరిగిపోతున్నది. కొండయ్య విజయం ధృవపడుతున్నకొద్దీ, విజయావకాశాలు పెరుగుతున్నకొద్దీ ప్రత్యర్థి వర్గం ఎంతగా కలవరంచెందిపోతున్నదో, ఎంతగా చిరాకుపడిపోతున్నదో, దిక్కుతోచకుండా ఎట్లా పరుగులుతీస్తున్నదో ఈ ప్రచారంచూస్తేనే అర్థమవుతుంది. ఈ ప్రచారమేగాదు, వీరు తమ శక్తియుక్తులను, మందిమార్బలాన్ని, ఎలక్షన్ కళాకౌశలాన్ని కావలి మీద కేంద్రీకరించడంచూచినా వీరి ఈ గందరగోళపరిస్థితి అర్థమవుతుంది.

కొండయ్యమీద జరుగుతున్న ఈ విద్వేషప్రచారానికి వేరే సమాధానం పనిలేదు—31తేది కామరాజ్ విజయోత్సవమే ఒక చెంపపెట్టు. అదెక్కడి జనం, అదెక్కడి వుత్సాహం, అదెక్కడి ఆనందాతిశయం! వీరంతా పల్లెలనుండి ఎవరు పిలిస్తేవచ్చారు? ఎవరు నిర్బంధిస్తే వచ్చారు? ఎవరు కిరితేవచ్చారు? ఎందుకోసంగావచ్చారు? —ఈదృశ్యం చూచిన తర్వాత కావలిలో గెలుపు ఎవరిది అని ప్రశ్నించవలసిన అవసరమేలేదు.

కామరాజ్ వచ్చిననాటి ప్రదర్శనా హోన్నిబట్టేకాదు; వివిధఫిర్కాలలోని పరిస్థితిని పరిశీలించినా తేలేవిషయం కొండయ్య విజయం అనుమానాస్పదం కాకపోవడమేగాదు; కొండయ్య ప్రత్యర్థి వర్గాలు తీరని అపజయాన్ని, అవమానాన్ని పొందక తప్పదనేదికూడా స్పష్టమవుతున్నది. అందుకే ఫిర్కాలలో ఎవరికి ఎన్నిఓట్లు రావచ్చుననేది ఒక స్థానిక పరిశీలకుడు నియోజకవర్గమంతా కలయతిరిగి లెక్కవగావేసిన అంచనాను పాఠకుల ముందు వుంచదలచాము.

ముందు కామరాజ్ విజయోత్సవాన్ని గూర్చి నివేదిస్తాను.

31తేది సాయంకాలం 4–30గంటలకు రావలసిన శ్రీ కామరాజ్ బృందం రాత్రి 9 గంటలకు వచ్చింది. మధ్యాహ్నానికే కావలిటవున్ పల్లెలనుండి చేరిన వేలాది ప్రజలతో క్రిక్కిరిసిపోయింది. హోటళ్ళలో కాఫీనీళ్ళుకూడా దొరకలేదు. కామరాజ్ ఒంగోలుకు రావడమే ఆలస్యం; మధ్యలో శ్రీ చెంచురామానాయుడుగారు సింగరాయకొండలో పెద్దసభ ఏర్పాటుచేశారు; కనీసం పదివేలమందైనా వచ్చివుంటారు. సింగరాయకొండ తర్వాత కావలి నియోజకవర్గానికి ఉత్తరముఖ ద్వారమైన రుద్రకోటవద్ద పందిలివేసి, కామరాజ్‌ను ఆపి, సన్మానించి పంపారు. కావలిలో ఐదు లాంతర్లవద్ద కామరాజ్ బృందానికి ఘనంగా స్వాగతం యివ్వబడింది. కామరాజ్, ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డిగారలు దిలక వాహనారూఢులై దాదాపు ముక్కాలుగంట వూరేగింపుతో తి. వ. హైస్కూలులోని సభాస్థలికి వెంచేశారు. సభాస్థలి జనవాహినితో నిండిపోయింది. వేదిక అలంకరణ ప్రత్యేక ఆకర్షణ.

కామరాజ్ వేదికఎక్కగానే శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు వారిని మాలాలంకృతుని చేశారు; ఇరువురూ కుశలప్రశ్నలు వేసు

—తరువ 12 వ పేజీలో


## రైతులకు సదవకాశము

మా వద్ద 'ప్యారీ' కంపెనీవారి అన్నిరకముల ఎరువులు, చీడల మందులు లభించును.

### దర్శి గురుస్వామిశెట్టి అండ్ కో.

(హోల్‌సేల్ అండ్ రిటైలు ఎరువుల వ్యాపారులు.)

సంతపేట—నెల్లూరు.

పోష్టుబాక్సు నెం. 55. ఫోన్ : 417.

సిమెంటు కావలసినవారు మాతో సంప్రదించండి.

### డి. రామచంద్రరావు,

పోష్టుబాక్సు నెం. 55. ఫోన్ : 417.

సంతపేట—నెల్లూరు.


శ్రీ గోపాలరెడ్డిగారి అభిప్రాయం

# కందుకూరు డివిజన్ లోని ఐదుసీట్లూ కాంగ్రెస్‌కు లభించితీరుతాయి!

## కనిగిరిలో మార్పు : కొండపి ప్రచార స్తబ్ధత

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు గత 25 తేదినుండి వారంరోజులపాటు కావలి పార్లమెంటు నియోజకవర్గంలోని కావలి, కందుకూరు, కొండపి, కనిగిరి, పొదిలి, దర్శి శాసనసభస్థానాలలో పర్యటించి కాంగ్రెస్ వ్రబోధంగావించారు. పార్లమెంటు కాంగ్రెసుఅభ్యర్థి శ్రీ రేబాల దశరథరామరెడ్డి గోపాలరెడ్డిగారితో సంచరించారు. ఆయా శాసనసభ అభ్యర్థులుకూడా ఆయానియోజకవర్గాలలో తిరిగారు. కనిగిరిలోమాత్రం పులి వెంకటరెడ్డిగారు మొదటిరోజు ముఖం తప్పించారుకాని, రెండవరోజు కలసుకున్నారు. ఉదయం మొదలు అర్ధరాత్రి వరకు పర్యటనసాగింది.

పర్యటనానంతరం గోపాలరెడ్డిగారిని కావలిలో కలసుకొని ఆయా నియోజకవర్గాల పరిస్థితినిగూర్చి అడుగగా; ప్రజల వుత్సాహాన్ని చూచినప్పుడు ఈ ఐదు స్థానాల్లో కాంగ్రెస్ ఘనవిజయం పొందగలదనేఅభిప్రాయం తనకు కల్గిందని చెప్పారు. కందుకూరు నియోజకవర్గ స్వతంత్రఅభ్యర్థి డాక్టరు కోటారెడ్డిగారి స్వగ్రామమైన పాకలలో అర్ధరాత్రి సమయంలో జరిగిన సభకు వేలాదిజనంరావడం విశేషమని గోపాలరెడ్డిగారన్నారు. ఉలవపాడులోకూడా చాల పెద్దసభ. మంత్రిగా కానెన్నోసార్లు ఉలవపాడుకుపోయానని, కాని ఇంతటి ప్రజోత్సాహాన్ని తాను చూడలేదనికూడా గోపాలరెడ్డిగారు చెప్పారు.

కందుకూరుటవునులో జరిగిన సభ బ్రహ్మాండమైనది. పదిహేనువేలకు పైగా వచ్చారు. గోపాలరెడ్డిగారి వుపన్యాసం కూడా చాల తీవ్రంగా, వుత్తేజకరంగా సాగిందని గోపాలరెడ్డిగారివెంట పర్యటించినవారుచెప్పారు. డాక్టరు కోటారెడ్డి అవకాశవాదాన్ని శ్రీ గోపాలరెడ్డి నిశితంగా విమర్శించారు. కోటారెడ్డిగారు కాంగ్రెస్ టికెట్టు రాజకీయాల వుపకరణంగాగాక, స్వతంత్రంగాపోటీచేసివుంటే సంతోషించి వుండేవారమని; ఇప్పుడు వారిపట్ల గౌరవం తగ్గిందని; విద్యార్థిదశనుండి కమ్యూనిస్టు అభిమానిగా వుండిన శ్రీ కోటారెడ్డి, ఇప్పుడు స్వతంత్రపార్టీ గుర్తుతో పో... చేయడం, మతం మార్చుకోవడం తో... నీయమని విమర్శించారు. గోపాలరెడ్డిగా... కందుకూర్పువనంగం సదస్సుల హార్దిక...

—తరువ 11 వ పేజీలో


## THE CANARA BANKING CORPORATION LIMITED

(Estd : 1906)

Regd. Office: **Udipi.** Adm. Office: **Mangalore.**

**CUMULATIVE DEPOSIT SCHEME**

Attractive interest upto 7.54% p. a.

Deposits are received for periods of 12, 24, 36, 48 and 60 months at Re. 1/- or multiples thereof.

For the benefit of salaried employees and middle class people who can afford to save a fixed portion of their earnings monthly, these deposits are convenient.

| Regular monthly deposits of | Will yield at the end of | | | | |
|---|---|---|---|---|---|
| | 12 months | 24 months | 36 months | 48 months | 60 months |
| Rs. P. | Rs. P. | Rs. P. | Rs. P. | Rs. P. | Rs. P |
| 10—00 | 123-50 | 255-00 | 395-00 | 545-00 | 715-00 |
| 25—00 | 308-75 | 637-50 | 987-50 | 1362-50 | 1787-50 |
| 50—00 | 617-50 | 1275-00 | 1975-00 | 2725-00 | 3575-00 |
| 100—00 | 1235-00 | 2550-00 | 3950-00 | 5450-00 | 7150-00 |

Further particulars can be had from the Bank's nearest branch office.

**70 Branches at your service.**

—K. RAMADAS NAYAK
General Manager.

